విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

వివక్షత, వర్గ వ్యతిరేకత ప్రదర్శిస్తున్న ప్రభుత్వం

ధర్నాలో ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం 13 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయుల కార్మిక పెన్షనర్లపై మాటలలో ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెబుతూ చేతల్లో మాత్రం వివక్షత, వర్గ వ్యతిరేకతతో వ్యవహరిస్తుందని ఎస్టీయూ రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి తిమ్మన్న విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్టీయూ పిలుపుమేరకు బుధవారం కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్‌లో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నేళ్లలో 1వ తేదీకి జీతాలు చెల్లించాలని ఉపాధ్యాయులు అందోళనలు చేయాల్సి రావడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలన్నీ మార్చి నెలలోపు చెల్లిస్తామని చెప్పి ఆనాడు రాష్ట్ర మంత్రులు జేఏసీకి హామీ ఇచ్చి మాట తప్పారని, బకాయిల గురించి ఎప్పుడు ప్రశ్నించినా ఆర్థిక పరిస్థితులను సాకుగా చూపుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఉద్యోగులకు హక్కుగా ఇవ్వాల్సిన కరువు భత్యం బకాయిలు చెల్లించకపోవడం కాకుండా దాచుకున్న సొమ్ములను కూడా సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టడం క్షమార్హం కాదన్నారు. నిరసనలకు భయపడుతున్న ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా చేసే ధర్నాలకు కూడా అనుమతి నిరాకరిస్తూ ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తుందని ఆయన తెలిపారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన దాదాపు రూ.వేల కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించకపోతే డిసెంబర్ 20వ తేదీన విజయవాడలో రాష్ట్రవ్యాప్త ధర్నాకు ఎస్టీయూ సిద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ కృష్ణా జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ శ్రీనివాస్, పి ఇమ్మానుయేలు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఎంవిఎస్ఎన్ ప్రసాద్, జిల్లా ఆర్థిక కార్యదర్శి కొణతం మాధవరావు, ఇతర రాష్ట్ర నాయకులు కొమ్ము ప్రసాద్, డి చంద్రశేఖర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వి బిక్షమయ్య, మండలాల నుండి ఎస్టీయూ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరజవాన్ల కుటుంబాలకు చేయూత : కలెక్టర్

విశాలాంధ్ర-మచిలీపట్నం: వీర జవాన్లకు వందనం సమర్పించటం, వారి కుటుంబాలకు చేయూతనివ్వటమే సాయుధ దళాల పతాక దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. బుధవారం కలెక్టర్ బంగ్లాలో సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కృష్ణా, ఎన్‌టీఆర్ జిల్లాల సైనిక సంక్షేమ అధికారిణి సర్జన్ లెఫ్టినెంట్ కమాండర్ కళ్యాణ వీణ.కె(రిటైర్డ్) కలెక్టర్‌కు పతాక నిధి జెండాను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్‌బాషా జిల్లాలోని సైనికులకు, మాజీ సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు సాయుధ దళాల పతాక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత సైనిక దళాలు, మొక్కవోని దీక్షతో చూపిన దేశభక్తి, సాహసం, త్యాగాల పట్ల దేశం గర్విస్తుందన్నారు. పాకిస్థాన్, చైనా యుద్ధ సమయాల్లో, కార్గిల్ యుద్ధంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో సైనికుల ధైర్యసాహసాలు, తెగువకు జాతి యావత్తు గర్విస్తుందన్నారు. సాయుధ దళాల నిధికి ఆయన తన తొలి విరాళాన్ని అందచేశారు. సాయుధ దళాలు దేశరక్షణ కొరకు అహర్నిశలు చేస్తున్న కృషి, శత్రువుల బారి నుండి దేశాన్ని రక్షిస్తూ వారు చేసిన త్యాగాలు గుర్తు చేసుకుంటూ, వారి కుటుంబాలకు అందరూ అండగా నిలబడాల్సిన ముఖ్యమైన రోజన్నారు. ఎంతోమంది సైనికులు దేశ రక్షణలో తమ ప్రాణాలు తృణప్రాయంగా అర్పించారన్నారు. మనందరి రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేసిన సైనికుల కోసం ఈ పతాక నిధికి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు విరివిగా విరాళాలు అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు, మచిలీపట్నం సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడెల్లి వసంతరావు, ముఖ్య కార్యదర్శి శరత్‌బాబు, కార్యనిర్వహణ కార్యదర్శి ఎన్.వాల్టర్స్, వై.లక్ష్మణరావు, జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

విశాలాంధ్ర-గూడూరు : అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కృష్ణ జిల్లా ఏఐటీయూసీ కన్వీనర్ టీ తాతయ్య డిమాండ్ చేశారు. పెడన మున్సిపాలిటీలో పనిచేస్తున్న ముఠా కార్మికుల సమావేశం సర్వోదయ వివర్స్ సొసైటీ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ కట్ట హేమసుందర్ రావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీ తాతయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఐదు కోట్ల పైగా అసంఘటిత రంగంలో ముఠా కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఏ విధమైన సంక్షేమ పథకాలు అందటలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ముఠా కార్మికులకు అవసరమైన సంక్షేమ పథకాలలో భాగంగా ప్రతి కార్మికునికి 60 సంవత్సరాల నుండి తర్వాత నెలకి రూ 5000 పెన్షన్ ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుడు ఏదైనా ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వమే 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ముఠా కార్మికుల ఈఎస్ఐ, ఈపీఎఫ్ ప్రభుత్వమే కట్టాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ముఠా కార్మిక సంఘం అధ్యక్షులు కట్ట హేమ సుందరావు సెక్రటరీ ఏలేష్ వెంకటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్‌ఎండి ఇసాక్.జాయింట్ సెక్రెటరీ పీవీకే సుబ్రహ్మణ్యం కోశాధికారి అబ్దుల్ ఐ, కమిటీ సభ్యులు జోగి పైడియా, నూలు ఈశ్వరరావు, బత్తినపోతురాజు మురాల నాగేశ్వరరావులు పాల్గొన్ని ప్రసంగించారు.

ఉయ్యూరులో కేసీపీ క్రషింగ్ ప్రారంభం

విశాలాంధ్ర-ఉయ్యూరు: కేసీపీ మిల్లులో చెరకు క్రషింగ్‌ను బుధవారం కేసీపీ షుగర్స్ యూనిట్ హెడ్ సీతారామదాసు దంపతులు స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో అతిథిగా పాల్గొన్న ఏపీ రైతుసంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ కేవలం ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్లే చెరకు సాగు ప్రశ్నార్థకంగా మారిందని, దీంతో చెరకు పరిశ్రమలు నడపటం కష్టతరమైందన్నారు. గతంలో 30 చెరకు పరిశ్రమలు ఉంటే ఇప్పుడు 5 మాత్రమే ఉన్నాయని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రసాద్ అన్నారు. 2022-23 సంవత్సరంలో చెరకు క్రషింగ్ లాంఛనంగా ప్రారంభమైందని. గతం కంటే చెరకు దిగుబడి తగ్గినప్పటకి, రైతులు మాత్రం ఆశాజనకంగా ఉన్నారని కెసిపి షుగర్స్ జనరల్ మేనేజర్ (కేన్) వివి పున్నారావు అన్నారు. ఈప్రారంభోత్సవంలో రైతు సంఘాల నాయకులు ఎస్‌బి కృష్ణారావు, కార్మిక సంఘం నేత బాలసుబ్రమణ్యం, సిబ్బంది పాల్గోన్నారు.

బీసీ ద్రోహి జగన్మోహనరెడ్డి: కొనకళ్ల

విశాలాంధ్ర-మచిలీపట్నం: బీసీ సబ్‌ప్లాన్ నిధులు రూ.34వేల కోట్లు దారి మళ్ళించిన బీసీ ద్రోహి జగన్మోహనరెడ్డి అని కృష్ణాజిల్లా టిడిపి అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు ధ్వజమెత్తారు. కొనకళ్ళ నారాయణరావు ఆధ్వర్యంలో బుధవారం ఇదేం ఖర్మ బిసిలకు కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న బీసీ వ్యతిరేక వైఖరి, బీసీ అణచివేత చర్యలను ఖండిస్తూ కలెక్టరేట్ ఎదుట నిరశన చేపట్టారు. అనంతరం పాదయాత్రగా వెళ్ళి కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన 100 సంక్షేమ పథకాలను రద్దు చేసి రూ.34వేల కోట్ల బిసి నిధులను జగన్మోహనరెడ్డి ప్రభుత్వం దారి మళ్ళించటం సిగ్గుచేటన్నారు. మూడున్నరేళ్ళ వైసిపి పరిపాలనలో బిసి సాధికారతను జగన్మోహనరెడ్డి మంటగలిపారన్నారు. ఆదరణ పథకం రద్దు చేశారని, స్థానిక సంస్థల్లో 10శాతం రిజర్వేషన్లు కోత వేసి సుమారు 16800 రాజ్యాంగబద్ధ పదవులను బిసిలకు దూరం చేశారన్నారు. రాష్ట్రంలో బిసిల అసైన్డ్‌భూములు 8వేల ఎకరాలు పైబడి బలవంతంగా స్వాధీనం చేసుకున్నారన్నారు. 56కార్పొరేషన్‌లు పెట్టి వాటిని నిధులు ఇవ్వలేదని, బిసి మంత్రులను డమ్మీలను చేసి మొత్తం అధికారాన్ని జగన్మోహనరెడ్డి చెలాయిస్తున్నారన్నారు. సామాజిక న్యాయాన్ని ఇలా గొంతు కోస్తుంటే వైసిపి బిసి మంత్రులు నిలదీయలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. దారి మళ్ళించిన రూ.34వేల కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేసిన బిసి రిజర్వేషన్లు, ఆదరణ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గన్నవరం, గుడివాడ, పామర్రు, పెడన, పెనమలూరు నియోజకవర్గ బాధ్యులు బచ్చుల అర్జునుడు, రావి వెంకటేశ్వరరావు, వర్ల కుమార్‌రాజా, కాగిత కృష్ణప్రసాద్, బోడె ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, పి.వి.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

విశాలాంధ్ర-గుడివాడ : 20 ఏళ్లుగా ఎంతో మందిని ఉపాధ్యాయులుగా తీర్చి దిద్దిన ఎంఈడిలు నేడు ఉపాధి అవకాశలు లేక రొడ్డున్న పడినట్లు ప్రభుత్వం వెంటనే ఉపాధి అవకశాలు కల్పించాలని రాష్ట్ర ఎంఇడి అభ్యర్థుల సంక్షేమ సంఘం కన్వీనర్ బి.రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్‌జివో హెరాంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంక్షేమ సంఘం మహిళా కన్వీనర్లు పి.నిర్మలకుమారి, జి.సుచరితలతో కలసి రమేష్ మాట్లాడుతూ అర్హత కలిగి ఎంఇడి పూరి చేసిన 10వేల మంది నిరుద్యోగులగా నేడు ఉన్నమన్నారు. గత 20 సం.లుగా ప్రైవేట్ డిఎడ్, బిఎడ్ కాలేజీలలో అనేక వేలమందిని ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన మా కుటుంబాలు నేడు ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. 2, 3 పీజీలు పూర్తీ చేసి పలు ఉపాధ్యాయ కళాశాలలో ఏళ్ల తరబడి పని చేసిన మాకు నేడు డిఇడి, బిఇడిలను కళాశాల తీసి వేయడం వల్ల మా పరిస్థితి నేడు అర్థిక ఇబ్బందులు పడుతునమన్నారు. 1988 నుండి గత ఏ ప్రభుత్వమూ ఎంఎడ్ అర్హతతో ఎం.ఈ.ఓ, డిప్యూటీ డి.ఈ.ఓ , ప్రభుత్వ డైట్, బిఎడ్ కాలేజీలలో నియామకాలు చేపట్టలేదన్నారు. ఉపాధి ఇచ్చే నోటిఫికెషన్స్ అందుబాటులోకి రాక మా వయస్సు దాటిపోయిందన్నారు. రానున్న నోటిఫికెషన్స్‌లో మాకు ప్రత్యేక గ్రేస్ మార్కులు ఇవ్వాలని, అవుట్ సోర్సింగ్ పోస్టులుకు అయినా అర్హత కల్పించి ఉపాధి కల్పించాలన్నారు. ఎం.ఈ.ఓ 1,2 నియామకాలు, ప్రభుత్వ డైట్, బిఎడ్ కాలేజీలలో నియామకాల చేప్పాటలన్నారు. డిప్యూటీ డి.ఈ.ఓ నియామకాలు, సచివాలయంలో ఎడ్యుకేషనల్ సెక్రటరీ, నాడు నేడు పథకాలలో నియామకాలలో తమకు ప్రధ్యత కల్పించాలన్నారు. వయస్సు పరిమితిని పెంచడం, ప్రైవేట్ ఉపాధ్యాయ కళాశాలలను పెచ్చాలని, ప్రతి సంవత్సరం రాటిఫికేషన్ జరిగేలా చూడలని, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ నియామకాలలో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలిని డిమాండ్ చేశారు.

నేడు జెడ్పీ హైస్కూల్ ప్రారంభం

విశాలాంధ్ర-గన్నవరం: ఉంగుటూరులోని జెడ్పీ పాఠశాలలో నూతనంగా నిర్మించిన భవనాల 10 గంలకు ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యే డా.వల్లభనేని వంశీ, ఎంపీ వల్లభనేని బాలశౌరి, జెడ్పీ అధ్యక్షులు ఉప్పలహారిక ముఖ్య ప్రజా ప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు వస్తారని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, గన్నవరం నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

ఘనంగా దత్త జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కోడూరు : స్థానిక షిర్డీ సాయి జ్ఞాన మందిరంలో దత్తజయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మందిరంలోని దత్తాత్రేయ స్వామికి ఉదయం పూజలు, అభిషేకాలు చేసి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసారు.

నత్తనడకన జగనన్న గృహ నిర్మాణ పథకం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గృహ నిర్మాణ పథకం పేరుతో చేపట్టిన పనులు నత్తనడకన సాగుతున్నాయని, లబ్ధిదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గుడ్లవల్లేరు మండలంలోని 22 పంచాయతీల పరిధిలో రెండు సంవత్సరాల క్రితమే ఈ పనులను ప్రారంభించినప్పటికి ఓ కొలిక్కిరాక పోవటం విచారకరమని వారు వాపోతున్నారు.

మండల ప్రత్యేక అధికారిగా సుబ్బారావు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా గుడివాడ డివిజన్ అభివృద్ధి అధికారి కె. ఎస్.ఎస్.సుబ్బారావు వ్యవహరిస్తున్నారని ఎంపీడీఓ దారపు శ్రీనివాస్ బుధవారం చెప్పారు. మండలంలో జరుగుతున్న, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించే బాధ్యతను ఈ అధికారి చేపడతారని ఆయన తెలిపారు.

తుఫాను హెచ్చరికతో రైతుల్లో ఆందోళనలు

విశాలాంధ్ర-కోడూరు : ఆగ్నేయ బంగాళాఖాతాన్ని ఆనుకుని పశ్చిమ-ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో రానున్న రెండు రోజులలో భారీవర్షాలుపడే అవకాశం ఉందని, అధికారులు హెచ్చరికలు తెలియచేయటంతో మండలంలోని రైతులు అదోళనలు వ్యక్తం చేస్తున్నారు.

కన్నుల పండువగా శ్రీనివాస కళ్యాణం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: డోకిపర్రు మహాక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. బుధవారం స్వామివారు

గజ వాహనంపై విహరించారు. సప్తమ మహొత్సవాల్లో భాగంగా మూడో సుప్రభాత, తోమాల సేవ, అర్చన కైంకర్యాల అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి, భూదేవి సహితంగా గజ వాహనంలో డోకిపర్రులో విహరించి గ్రామస్తులు, భక్తుల నుంచి పూజలు అందుకున్నారు. గజ వాహనం మీద విహరించిన వేంకటేశ్వరుడిని దర్శించుకుని తరిస్తే మోక్షం కలుగుతుందని వేదపండితులు వివరించారు. అంతకు ముందు పాలు, నెయ్యి, తేనే తదితర సుగంధ ద్రవ్యాలతో వేంకటేశ్వరునికి అభిషేకం నిర్వహించారు. స్వామివారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని తరించారు. సాయంత్రం రథోత్సవం, గరుడోత్సవం జరిగాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీ వీకృష్ణారెడ్డి, సుధారెడ్డి పర్యవేక్షణలో జరిగిన పూజాదికాల్లో నిర్వాహకులు పీ వీరారెడ్డి, విజయలక్ష్మి, కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. గురువారం డోకిపర్రులో విశేష శ్రీనివాస కళ్యాణం, చూర్ణోత్సవం, వసంతోత్సవం, దోపు ఉత్సవం, ధ్వజ అవరోహణ, చంద్ర ప్రభ వాహన ఉత్సవం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు ఉంటాయని, నూతనంగా నిర్మిచిన కోనేటిని ప్రారంభించటం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

దళిత మహిళలపై వైసీపీ ఆగడాలు

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : దళితులంటే వైసీపీ నాయకులకు చిన్న చూపని, మహిళా అని కూడా విచక్షణ లేకుండా వైసీపీ చేస్తున్న ఆగడాలను శృతి మించి పోతున్నాయని జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి రామకృష్ణ, బందర్ ఇంచార్జ్ బండి రామకృష్ణ లు తీవ్రంగా విమర్శించారు. బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచిగా గెలిచిన ఒక మహిళను వైసిపి తీర్థం పుచ్చుకోవాలని హింసలకు గురి చేస్తున్నారని, కైకలూరు నియోజకవర్గం కోరుకొల్లు గ్రామం పంచాయతీ సర్పంచ్ అయిన ఒక దళిత మహిళను కావాలనే ఆమెను ఉద్దేశ పూర్వకంగా హింసిస్తున్నారని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో లంకి శెట్టి బాలాజీ, జనసేన పార్టీ నగర కార్యదర్శి గడ్డం రాజు, వంపు గడవల చౌదరి, సర్పంచ్ బట్టు లీల కనకదుర్గ జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నాట్యోత్సవాలలో కళాపీఠం విద్యార్థిని శరణ్యకి ప్రథమబహుమతి

విశాలాంధ్ర-కూచిపూడి : రాష్ట్ర ప్రభుత్వం జిల్లాస్థాయిలోనిర్వహించిన కళోత్సవ్-2022 నాట్య పోటీలలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం డిప్లమో విద్యార్థిని జల్లూరి శరణ్య ప్రథమ స్థానం పొందిందని ఆ విద్యార్థిని గురువు కళా పీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ బుధవారం వివరించారు. ఈ పోటీలను అంగులూరు డైట్ కళాశాలలో మంగళవారం నిర్వహించారని వివరించారు. ఈ విజేతను ప్రధానాచార్యులు కళారత్న డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి అభినందించారు.

అన్ని వర్గాలను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-చల్లపల్లి : రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలనూ మోసం చేస్తోందని మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, జిల్లా తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి పేర్కొన్నారు. చల్లపల్లి మండలం పాగోలు గ్రామంలో బుధవారం రాత్రి ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వంలో జరుగుతున్న దోపిడీని వివరిస్తూ చంద్రబాబు హయాంలో జరిగిన ప్రగతిని తెలియచేశారు. ప్రజలు ఏయే అంశాలపై ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, నవరత్నాల పేరుతో అన్నివర్గాల ప్రజలను ప్రభుత్వం వంచిస్తోందని విమర్శించారు. దళితులు, బీసీలకు సంబంధించి అనేక పథకాలు రద్దుచేసి సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారని తెలిపారు. కార్పోరేషన్ల పేరుతో అనుకూలురులకు పదవులు కట్టబెట్టడం మినహా ఆ కార్పోరేషన్లకు రూపాయి బడ్జెట్ కేటాయించకుండా ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండల క్లస్టర్ ఇన్చార్జిలు మల్లంపల్లి శివరామకృష్ణ, మోర్ల శివ, టీడీపీ నేతలు షేక్ నభీ ఘోరీ, మేకా వెంకటేశ్వరరావు, మట్టా అశోక్, వీర్ల మధు, బెల్లంకొండ అర్జునరావు, జన్ను నాంచారయ్య, కుంభా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తపస్వికి కొవ్వొత్తులతో నివాళులు

విశాలాంధ్ర-పమిడిముక్కల: గుంటూరు జిల్లా తక్కెళ్ళపాడులో ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురైన వైద్య విద్యార్థిని పిన్నమనేని తపస్వీకి తెలుగు దేశం నాయకులు ఎన్.ఐ.ఆర్‌లు కొవ్వుత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార రాజా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం లో మహిళల కు రక్షణ లేదని విమర్శించారు. భగవంతుడు ఆమె ఆత్మ శాంతి కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.అర్.ఐ. మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఎ.కృష్ణప్రియ యం.ఇందిర జక్కా శ్రీనివాసరావు డి.శంకర్రావు ఉమామహేశ్వరరావు ఎ.సురేష్ బోలెం లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇదేంఖర్మ మన రాష్ట్రానికి...

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కాజలో" ఇదేం ఖర్మ మన రాష్ట్రాని"కి నిరసనకార్యక్రమాన్ని నిర్వహించారు. పామర్రు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త వర్ల కుమార్ రాజా ఈ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ అనుస్తున్న వైఖరిపై, అనాలోచిత చర్యలపై , రైతుల సమమస్యలు, అక్రమ ఇసుక విధానం, విద్యుత్ చార్జీల పెంపు లాంటి అంశానలను ప్రస్తావిస్తూతీవ్రంగా మండిపడ్డారు.. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షుడు మండవ శ్రీకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ యార్లగడ్డ శ్రీనివాసరావు, నాయకులు మురాల కిషోర్, ఉప్పలపు శివాజీ, వీరంకి తులసీదాసు, యార్లగడ్డ సుబ్రహ్మణ్యం, మండవ వెంకటేశ్వరరావు, యార్లగడ్డ మోహన్ రావు, శీలం బాబురావు పాల్గొన్నారు.

కళా ఉత్సవ్ రాష్ట్ర పోటీలకు కేకేఆర్ గౌతమ్ విద్యార్థులు

విశాలాంధ్ర-గుడివాడ : త్వరలో జరిగే రాష్ట్రస్థాయి జరిగే కళా ఉత్సవ్ పోటీలకు కె.కెఆర్ గౌతమ్ విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపల్ ఎం.సత్యరామ్, ఆర్.జ్యోతిలు బుధవారం ఒక తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 5,6తేదిల జరిగిన జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో గౌతమ్ స్కూల్ విద్యార్థులు శాస్త్రియ, జానపద, సంగీతం, నృత్యం, చిత్రలేఖనంలో పోటిలలో పాల్గొని జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచారన్నారు. త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎస్. డింపుల్‌హర్షిత, బి.వి తేజ, సి.బృందావని, కె.ఎస్ త్రిభువన, ఎస్.సాయిప్రణవి, జిమోహిత్, డి.విష్ణువర్ధనిలు ఎంపికైనట్లు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గుడ్లవల్లేరు బ్రాంచి, కృష్ణా జిల్లా

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని "యాథాతథ స్థితి"లో ఇ-వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీలో అమ్ముటకు నిర్ణయించినారు.

ఋణగ్రహీత & అకౌంట్ నెం.	వాహనం & మోడల్	వాహనం నెం	రిజర్వు ధర / ఇయమ్‌డి
కంఠంపాటి వెంకటేశ్వరరావు A/c No: 35743016007	Tata indigo ECS 2015 Model	AP16 DJ 3549	రిజర్వు ధర: రూ. 80,000/- ఇయమ్‌డి: రూ. 8,000/-

ఇ-వేలం తేది & సమయం: 14.12.2022, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు
బిడ్ సమర్పించుటకు ఆఖరు తేది & సమయం: 13.12.2022 సా॥ 4.00 గం.ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.1,000/-ల గుణింపులో ఆన్‌లైన్లో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు: (1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు మిగిలిన సొమ్మును 15 రోజుల లోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) వాహనము తనిఖీ కొరకు మరియు ఇతర వివరములకు సంప్రదించవలసిన నెంబరు: 9949985579. (5) వాహనం రిజిస్ట్రేషన్ బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌ది మాత్రమే. (6) ఇతర వివరములకు బ్రాంచ్ మేనేజర్, గుడ్లవల్లేరు బ్రాంచి, కృష్ణా జిల్లా, మొబైల్ నెం. 9299885579 నందు మరియు ఇ-వేలం కొరకు మెస్సర్స్ సి1 ఇండియా లిమిటెడ్, శ్రీ ధరణికృష్ణ, మొబైల్ నెం. 9848182222 నందు సంప్రదించవచ్చును. దరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ "Branch Manager, Gudlavalleru Branch, Krishna District" పేరున తీయవలెను.

తేది: 07.12.2022
ప్రదేశం: గుడ్లవల్లేరు
సం/- అధీకృత అధికారి
గుడ్లవల్లేరు బ్రాంచి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మా ధాన్యం అమ్ముకునే హక్కు మాకు లేదా? అన్నదాత ఆగ్రహం

విశాలాంధ్ర-మోపిదేవి : ఆరుగలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకునే హక్కు మాకు లేదా అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వెంకటాపురం, శివరామపురం, రావివారిపాలెం గ్రామాల్లో రహదారుల వెంబడి పది రోజులుగా ఆరబెట్టుకుని కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నరు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఇప్పటికే వేలాది రూపాయలు పంట పెట్టుబడిగా పెట్టామని, వర్షం వస్తే మా పరిస్థితి ఏమిటంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గుట్టలుగా రహదారుల వెంబడి రోజుల తరబడి కాపలా కాయాల్సి వస్తుందని కన్నీరు పెట్టుకున్నారు. పది రోజులుగా ధాన్యం విక్రయించేందుకు రైతు భరోసా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నా ఏ ఒక్కరు పట్టించుకోలేదన్నరు. గడిచిన రెండు రోజులుగా అధికారులపై ఒత్తిడి తీసుకురాగా, మోపిదేవి, చల్లపల్లి మండలాల్లోని మిల్లులకు రవాణా చేసుకునేందుకు అనుమతులు ఇచ్చి తెల్లారే సరికి 35 కిలోమీటర్ల దూరంలోని మచిలీపట్నం మిల్లుకు మాత్రమే ధాన్యం రవాణా చేయండి అంటూ ఆదేశాలు ఇవ్వటంలో అంతర్యమేమిటో అర్థం కావటం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి పండించిన ధాన్యాన్ని మండలంలోనే ఉన్న మిల్లులకు రవాణా చేసుకునేలా త్వరితగతిన అనుమతులు ఇప్పించాలంటున్నారు. ఇప్పటికే రోజులు గడిచాయి. ఇప్పటికే రైతులు రైతు భరోసా కేంద్రాల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితి వచ్చింది. వర్షం కాస్తా కురిస్తే మా పరిస్థితి ఏమిటంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యాన్ని ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేయాలి : రావిరత్నగిరి

ధాన్యాన్ని ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేయాలని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావిరత్నగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోపిదేవి మండలం వెంకటాపురం ఆర్ బి కే వద్ద ఆరబోసిన ధాన్యాన్ని టిడిపి శ్రేణులు బుధవారం పరిశీలించారు. వాతావరణ హెచ్చరికలు పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఆరబోసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొమ్ము పవన్ కుమార్, తెలుగు యువత నాయకులు, కొల్లి మురళి, మండవ పవన్, ఎస్సీ సెల్ నాయకులు పొట్టి శ్రీనివాసరావు, కొల్లి కిషోర్, దేవినేని సుబ్రహ్మణ్యం, కంటమనేని మాధవరావు, కొమ్ము మల్లిబాబు వేములపల్లి శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-విజయవాడ : డిసెంబరు 4వ తేదిన జరిగిన విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ కో-ఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రోగ్రెసీవ్ ఫ్రంట్ ప్యానెల్ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం విజయటాకీస్ సమీపంలో ఉన్న కో-ఆపరేటీవ్ కార్యాలయం వద్ద బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన సొసైటీ ఎన్నికల్లో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఎస్టీయూ, యూటీఎఫ్‌ల ప్రోగ్రెసీవ్ ఫ్రంట్‌కు విజయాన్ని కట్టబెట్టిన ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. గత పాలక పక్షంగా ఉన్న ప్రోగ్రెసీవ్ ఫ్రంట్ నీతినిజాయితీగా ఉందన్నారు. కార్మికులు, ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండటం వలన మరింత మెరుగైన ఫలితాలను కట్టబెట్టారని చెప్పారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గుంజా అజయ్‌కుమార్ మాట్లాడుతూ మానిఫెస్టోలో పేర్కొన్న ప్రతి అంశాన్ని అమలు చేస్తామని చెప్పారు. రుణాలు రూ.10 లక్షల నుంచి 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. వడ్డీ ఒక్క శాతం తగ్గిస్తామని తెలిపారు. ఈ సంఘంగా ఎన్నికైన డైరెక్టర్‌లను అభినందించారు. ఎన్నికల ప్రోగ్రెసీవ్ ఫ్రంట్ సభ్యులను అభినందించిన వారిలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్. బాబూరావు, జిల్లా నాయకులు దోనేపూడి కాశీనాథ్, ఏఐటీయూసీ నాయకులు మూలి సాంబశివరావు, ఆసుల రంగనాయకులు, సీఐటీయూ నాయకులు ఎం.డేవిడ్, ఎస్టీయూ నాయులు డి.అశోక్‌కుమార్‌ఎం.సురేష్,, యూటీఎఫ్ నాయకులు అనంత్ ఉన్నారు. సొసైటీ పాలకపక్ష అధ్యక్షులుగా గుంజా అజయ్‌కుమార్, కార్యదర్శిగా తిరుమారెడ్డి బ్రహ్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా గుర్రం ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా సంహాద్రి మస్తాన్ రావులను డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా బచ్చు రాజేష్, భూపతి గోవిందరావు, టి.శివశంకర్, గుంటక ప్రతాప్‌రెడ్డి, ఏజెండ్ల ప్రభావతి, తాడిశెట్టి నాగరాజు ఉన్నారు.

ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా
గార్లపాటి అనుగ్రహ ప్రసాద్

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం ఎస్టీయూ మండల అధ్యక్షులు జి అనుగ్రహ ప్రసాద్‌ను ఎస్టీయూ జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు ఆయన బుధవారంతెలిపారు. ఈ సందర్భంగా అనుగ్రహ ప్రసాద్‌ను మంగళవారం రాత్రిరెడ్డిగూడెం మెయిన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రెడ్డిగూడెం కాంప్లెక్స్ చైర్మన్ దమోదరరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రసాద్ మరిన్ని ఉన్నత శిఖరములు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం అనుగ్రహ ప్రసాద్‌ను ఎస్టీయూ నాయకులు ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో ఆశాఖ మండల ప్రధాన కార్యదర్శి డి. కృష్ణ, జిల్లా కార్యదర్శి ఎమ్ శ్రీనివాసరావు, ఎస్టీయూ నాయకులు సుంకిరెడ్డి,శేఖర్‌రెడ్డి, అనిల్‌కుమార్, ప్రేమ్‌కుమార్, శ్రీనివాసరావు, ద్వారకనాద్, రవి, అనిల్‌సాయిరామ్, ఏడుకొండలు, అబీబుల్లా, చంద్రయ్య, గోపిరాజు, నాగరాజు, కిషోర్, యానీ, శబ్రీన్‌బేగం, హార్ష, షకిలా, జయశ్రీ, శిరీష, ముందాజ్‌బేగం, అంజనాదేవి, సునీత తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

క్రీడాస్ఫూర్తితో నడుచుకోవాలి
ఎమ్మెల్యే జగన్ మోహన్‌రావు

విశాలాంధ్ర-నందిగామ: బాలికలు ఆటల పోటీల్లో విరివిగా పాల్గొంటేనే మహిళలు సాధికారత దిశగా వెళుతున్నట్లు ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. కేవీఆర్ కళాశాలలో ఉమెన్స్ కబడ్డీ పోటీలలో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. పట్టణంలోని కెవిఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కృష్ణా యూనివర్సిటీ స్థాయి అంతర్ కళాశాలల ఉమెన్స్ కబడ్డీ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేత కార్యక్రమంలో ఎమ్మెల్యే బుధవారం పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థునులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని , విద్యార్థులు కూడా చదువుతోపాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. గెలుపు-ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో నడుచుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను గుర్తించి వారి నైపుణ్యాన్ని -ప్రతిభను పెంపొందించి వారు ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రభుత్వం ప్రత్యేక టోర్నమెంటల్ నిర్వహిస్తుందన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాల్లో కూడా క్రీడలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్ కళాశాల ప్రిన్సిపల్ రాయప్ప, వాసిరెడ్డి బాబురావు, పిటి వాసిరెడ్డి నాగేశ్వరరావు, అధ్యాపకులు వాసుదేవరావు, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు జర్నలిస్టుల వృత్తి పరమైన మానసిక ఒత్తిడిలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : జర్నలిస్టులు వృత్తి పరంగా ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి నివారణకు జర్నలిస్టులకు అవగాహన కల్పించేలా ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్ క్లబ్‌లో నేడు(గురువారం) సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రెస్ అకాడమీ సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గం.కు జరగనున్న ఈ సదస్సులో "జర్నలిస్టులకు మానసిక ఒత్తిడిలు-పరిష్కార మార్గాలు" అనే అంశంపై మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి జర్నలిస్టులకు సలహాలు-సూచనలందిస్తారు. సభాధ్యక్షులుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు, ముఖ్య అతిధిగా ఏపీ ప్రభుత్వ సలహాదారులు (కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్ పాల్గొంటారు. జర్నలిస్టుల వృత్తి పరమైన మానసిక ఒత్తిడిపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరూ పాల్గొని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామ సుబ్బారెడ్డితో జర్నలిస్టులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు అన్నారు.

బాలికపై అత్యాచారం చేసిన కేసులో 10 ఏళ్ళ జైలు

విశాలాంధ్ర-విజయవాడ లీగల్ : బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి 10 ఏళ్ళ కఠిన కారాగార జైలు శిక్ష, రూ. 5 వేలు జరిమానా విధిస్తూ విజయవాడ మహిళా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఐ.శైలజా దేవి బుధవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2011 జూన్ 5 న విజయవాడ, కృష్ణలంక ప్రాంతానికి చెందిన బాలిక (12) పై అదే ప్రాంతానికి చెందిన నిందితుడు ఉద్దవోలు వెంకట రమణ (42) మాయమాటలు చెప్పి అత్యాచారం చేశాడు. ఈ ఘటనపై బాలిక తల్లి కృష్ణలంక పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. ఈ కేసులో ఏ.పి.పి చంద్రగిరి విష్ణు వర్ధన్ 11 మంది సాక్షులను విచారించగా నిందితుడిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పునిచ్చారు.

దత్తాత్రేయునికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : దత్తాత్రేయ అవతారంగా తనను నమ్ముకున్న భక్తులను కాపాడుతూ జ్ఞానం,మోక్షం ప్రసాదిస్తూ ముత్యాలంపాడు శ్రీ షిరిడి సాయి మందిరంలో పూజలులందుకుంటున్న గురు దత్తాత్రేయునికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఆగమ శాస్త్రానుసారంగా సాగింది. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల త్రిమూర్తి అవతారమే దత్తాత్రేయుడు. అత్రి మహాముని అనసూయలకు పుత్రునిగా తమని తాము మార్గశిర పౌర్ణమి సమర్పించుకొని సిద్ధునిగా,ఆది గురువుగా పూజింపబడుతున్నాడు దత్తాత్రేయుడు. బుధవారం ఉదయం మందిర ప్రాంగణంలో గణపతి,లక్ష్మీ గణపతి,నవగ్రహ, సాయినాథ,దత్త హోమాలు శాస్త్రోక్తంగా సాగాయి. షిరిడి సాయి మందిరం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి గౌతమ్ రెడ్డి నేతృత్వంలో మందిరం అధ్యక్షులు పి లక్ష్మణరావు పర్యవేక్షించగా కోశాధికారి మందలపర్తి సత్య శ్రీ హరి, కార్యదర్శి ఇంచార్జి కుంచనపల్లి రవి,గోల్డ్ కుమార్ తదితర బాబా సేవకులు పాల్గొన్నారు. మధ్యాహ్నం దాదాపు వెయ్యి మంది బాబా భక్తులు, పేదవారికి భోజన ప్రసాద వితరణ.

నగరంలో నూతన బస్టాండా!?

విశాలాంధ్ర-విజయవాడ : వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ గర్జన సభ కోసం రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సులు బీఆర్‌టీఎస్ రోడ్డుపై బుధవారం పార్క్ చేయటంతో నగరంలో నూతన బస్టాండ్ ఏర్పాటు చేశారని అనిపించింది. అన్ని జిల్లాలకు చెందిన బస్సులు వివిధ ప్రాంతాల పేరుతో వరుసగా నిలపటంతో కొత్తవారికి విజయవాడ బస్టాండ్ ఇలా ఉంటుందా? అనే అనుమానం కలిగింది. ప్రయాణికులు మూటముల్లె సర్దుకుని బసుల కోసం వెతుక్కుంటూ రోడ్డుపై నడుస్తూ వెళ్లారు. చాంతాడంత పొడవున బసులు పార్కింగ్ చేయటంతో కొంత మంది డ్రైవర్లు బీఆర్‌టీఎస్ రోడ్డుపై ఉన్న డివైడర్లు ఎక్కించి ముందుగా సాగారు. రోడ్డుకు మధ్య మధ్యలో పోలీసులు ఉండి ట్రాఫిక్‌ను నియంత్రించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు డిపోల నుంచి బస్సులు ఏర్పాటు చేయటంతో ఆయా ప్రాంతాల్లోని సాధారణ ప్రయాణికులు ఆర్టీసీ బస్సులు లేక ఎదుర్కొన్న తీవ్ర ఇబ్బందులు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. బీఆర్‌టీఎస్ రోడ్డు వైపుగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఈ రోడ్డు దాటలేక ఇబ్బందులు పడ్డారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంట వరకు ఈ బస్సుల హడావిడి కనిపించింది.

విదేశాలలో ప్రతిభ కనపరిచిన వంశీకృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ : మూడు దశాబ్దాలకు పైగా ఆర్థోపెడిక్స్ వైద్యరంగంలో పేరు గడించిన ఎంజే నాయుడు రెండో కుమారుడు డాక్టర్ ఎం. వంశీకృష్ణ అర్థోపెడిక్స్ వైద్య విద్యలో అసమాన ప్రతిభను కనపరచి విజయవాడకి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా ఎంజే. నాయుడు హస్పిటల్ నందు ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ ఎం. వంశీకృష్ణ మాట్లాడుతూ తాను మణిపాల్ వైద్య కళాశాల నుండి ఆర్థోలో బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. తదుపరి డి పూర్తిచేసి, యూకే లో ఆర్థోపెడిక్స్ రీజనరేటివ్ మెడిసిన్ నందు ఎంసీహెచ్‌ను జర్మనీ దేశం హాంబర్గ్ నగరంలో యూరప్‌లోనే అతిపెద్ద జాయింట్ రీప్లేస్మెంట్ సెంటరైన ఎండోక్లీనిక్ నందు జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీ నందు ఫెలోషిప్‌ను, ఇటలీ దేశం మిలాన్ నగరంలో జాయింట్ ప్రిసర్వేషన్ అండ్ స్టెమ్సెల్ థెరపీ (మూలకణ చికిత్స) నందు ఫెలోషిప్‌ను సాధించి, అక్కడి ప్రొఫెసర్ల, డాక్టర్ల అభినందనలు అందుకున్నట్లు వివరించారు. తాను నేర్చుకున్న విద్యను తను పుట్టిపెరిగిన విజయవాడ నగరంలోని ప్రజల సేవలను వినియోగించనున్నట్లు, దానికి తమ ఎంజే.నాయుడు. హాస్పిటల్ నందు అందుబాటులో వుంటానని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎంజే.నాయుడు, డాక్టర్ ఎం. రవితేజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చెడు స్నేహాలు వదిలేయాలని 62వ డివిజన్ కార్పోరేటర్ ఎ.విజయలక్ష్మి అన్నారు. నవజీవన్ బాల భవన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో ఎల్‌బీఎస్ నగర్ లోని పుచ్చలపల్లి సుందరయ్య నగరపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రుల మాట వినాలని చెప్పారు. అందమైన విలువైన జీవితాన్ని మత్తు పధార్ధాలతో దుర్భరం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలు అనేవి ఎటువంటి పతనావస్థకి చేరుస్తాయో ముందుగానే అవగాహనతో తెలుసుకొని సక్రమమైన మార్గంలో జీవించాలని సూచించారు. నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ జె ఆంజనేయులు మాట్లాడుతూ ఏ వ్యక్తి అయినా ఈ మత్తు పదార్థాలు తీసుకుంటే చివరికి చనిపోవాలిసిందే అని చావు కూడా భయంకరంగా శరీరంలో అన్ని అవయవాలు పాడైపోయి బ్రతికి ఉన్న శవంలాగా జీవత్సవంలా మిగిలిపోతారని వివరించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్ జె వాణి, పుచ్చలపల్లి సుందరయ్య నగరపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆర్ ఏ గణపతి రావు, సచివాలయ మహిళా పోలీసులు కె ఉమా, యమ్ ప్రసన్న, బి శేషుకుమారి, జి శిరీష, కె మేఘమాలా, నూర్జహాన్, జి విజయ, నగరపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మేడూరు దేవాలయంలో
అష్టోత్తర శత కలశాభిషేకం

విశాలాంధ్ర-గంపలగూడెం : మేడూరు వీరాంజనేయ స్వామి వారి దేవాలయంలో 45వ హరే రామ నామ మహోత్సవంలో భాగంగా బుధవారం నాడు అష్టోత్తర శత కళాశాభిషేకం ఆలయ అర్చక బృందం ఘనంగా నిర్వహించారు. నీరాజన మంత్ర పుష్ప తదితర పూజా కార్యక్రమాలు ఆలయ అర్చక బృందం నిర్వహించారు. తదుపరి తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల రామకృష్ణ, ఆలయ మేనేజర్ జె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా దత్త జయంతి

విశాలాంధ్ర-గంపలగూడెం : స్థానిక షిరిడి సాయి ధ్యాన నిలయ ముందు బుధవారం నాడు దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాకు నవ ఫల రసాల అభిషేకం గావించారు. ప్రత్యేక అలంకరణలు, అనేక విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రైతుల గుండెల్లో రైళ్లు

విశాలాంధ్ర-కూచిపూడి : వాతావరణంలో ఏర్పడిన మార్పుతో వరిపైరు కోత కోసినరైతుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. ఈనెల 8,9 తారీకులలో తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తాయంతో ఒకవైపు వాట్సాప్ లో, మరొకవైపు పత్రికలు, టీవీ ఛానల్లో సమాచారం రావడంతో బుధవారం రైతులు వరి కుప్పలు వేయించడానికి ఉరుకులు, పరుగులు పెట్టారు. దీనితో కూలి రేటు మామూలుకంటేరెండు రెట్లు పెరిగింది. ఒకవేళ వర్షం పడితేపనల మీద తడిస్తే ధాన్యం దెబ్బతిని అమ్మకాలు జరగవేమోనని, ఒకవేళ అమ్మకుజరిగినా రేటు బాగా తగ్గిపోతుందనే భయంతో ఆందోళన చెందుతున్నారు.

విద్యతోనే లింగ వివక్షకు చెక్

విశాలాంధ్ర-వీరులపాడు: విద్యతోనే లింగ వివక్షకు స్వస్తి పలకవచ్చని, బాలికలు ఉన్నత చదువులపై దృష్టి సారిస్తే ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనవచ్చని ఎంపీపీ కోటేరు లక్ష్మి అన్నారు. వీరులపాడు మండల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ భవనంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో "లింగ వివక్షత" పై కిశోర బాలికల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల ఎంపీపీ కోటార్ లక్ష్మి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే చదువుపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.అవిద్య, అనాధారణ, లింగ వివక్ష వంటి వాటిని అధిగమించి బాలికలు ముందుకు దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో బాలికలు మగవారికి దీటుగా అన్ని రంగాల్లో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి, అంగన్వాడి కార్యకర్తలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బందికి బుధవారం శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హజరైన జడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సచివాలయ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు గ్రామాల సంక్షేమ, అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రామినేని దేవి ప్రవణ్య, తహశీల్దార్ పాల్, ఎంపీడీఓ శంకరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-తిరువూరు: వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాదాల నివారణకు కృషిచేయాలని తిరువూరు సెక్టార్-1 ఎస్సై సిహెచ్ దుర్గా ప్రసాద్ అన్నారు. స్థానిక బైపాస్ రోడ్డులో బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలు నడిపేవారు తప్పక లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ ధరించడంతో పాటు సీటు బెల్ట్ తప్పక ధరించాలని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ట్రాఫిక్ నిబంధనలపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. సరైన ధ్రువ పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు.

ఇదేం కర్మ రాష్ట్రానికి ...

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : టీడీపీ అధ్య క్షులు, మాజీ సీఎం చంద్రబాబునాయుడు పిలుపు మేరకు, చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమాన్ని లాంచనంగా 7 వ వార్డులో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముండ్లపాడు రాము, కంచ పోగు.రవి, పొట్ట పింజరు.రాము, మంద వెంకటే శ్వర్లు, మహిళలు పాల్గొన్నారు.

నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్యే లక్ష్యం

విశాలాంధ్ర-విజయవాడ(లబ్బీపేట): భారత దేశంలోని నిరుపేదలైన పిల్లలకు నాణ్యమైన విద్య,ఉద్యోగ అవకాశలను పెంపోందించడమే మురళికృష్ణ ట్రస్ట్,ఇటలీ కేర్ షేర్ లక్ష్యమని ఇటలీ కేర్ షేర్ అధ్యక్షురాలు ఎలిజబెత్తజీనా పేర్కొన్నారు. బుధవారం స్టెల్లా కాలేజి ఆడిటోరియంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడుతు భారత దేశంలో అధికంగా యువత ఉంది ఆ యువతకు సరియైన నైపుణ్యం అందిస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంగా స్కూల్ ఫర్ ఫ్యూచర్ ని అనే కాన్సెప్ట్ ను తీసుకొస్తున్నట్లు తెలిపారు.మురళి కృష్ణ ట్రస్ట్ ఇటలి టీమ్ తో కలసి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటలి నుండి కేర్ షేర్ ప్రతినిధులు,మురళి కృష్ణ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

18న దళిత గిరిజన జేఏసీ రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దళిత గిరిజన ప్రజల హక్కులు అవకాశాలు సంక్షేమ పథకాలు సబ్లా నిధులు ప్రత్యేక రక్షణ చట్టాల పరిరక్షణ కోసం ఈ నెల 18వ తేదీన విజయవాడలోని జింఖనా గ్రౌండ్స్ వద్ద ఉన్న కందుకూరి కళ్యాణ మండపంలో దళిత గిరిజన జెఏసి రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి జేఏసీ రాష్ట్ర సమన్వయకర్త మేళం భాగ్యరావు తెలిపారు.బుధవారం గాంధీనగర్ పరిస్థితిలో రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న దళిత గిరిజన వ్యతిరేక విధానాలపై పార్టీలకతీతంగా పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ప్రభుత్వాలు దళిత గిరిజన హక్కులు అవకాశాలను ప్రత్యేక రక్షణ చట్టాలను నిరువీర్యం చేయటంతో పాటు వీరి ఉనికిని కూడా దెబ్బతీస్తున్నాయన్నారు.దళిత గిరిజనులు తమ ఉనుకుని కాపాడుకోవడం కోసం తమను తాము రక్షించుకోవడం కోసం సమాయత్తం కావాలని కోరారు.అట్రాసి చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేయడంతో పాటు సబ్ ప్లాన్ కాలపరిమితి ఈ ఏడాదితో ముగిసిపోనున్నది దానిని తిరిగి పెంచడానికి భవిష్యత్తు కార్యాచరణ చేపట్టడానికి ఈ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.ఈ సదస్సులో దళిత గిరిజన జేఏసీ రాష్ట్ర చైర్మన్ మాజీ ఐఏఎస్ అధికారి టి గోపాలరావు ఐఆర్టిఎస్ మాజీ అధికారి డాక్టర్ పనబాక కృష్ణయ్య ఐపిఎస్ మాజీ అధికారి డాక్టర్ టిటి నాయక్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నక్క బాలయోగి పలువురు అధికారులతో,మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్,మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారన్నారు.దళిత గిరిజనులు కుడా వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కెవిపిసిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పరిశపోగు రాజేష్,కోసం రాము,సిరంశెట్టి నాగేంద్ర,ఇసుకల జయరాజ్,కాకాని లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

పరిచయం లేని వ్యక్తులతో బాలికలు అప్రమత్తం : సీడీపీఓ

విశాలాంధ్ర- కంచికచర్ల : నేటి సమాజంలో పసిపిల్లల నుండి పండు ముసలి వరకు మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని కంచికచర్ల మండలం శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ భార్గవి పేర్కొన్నారు. బుధవారం కంచికచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన మహిళల స్నేహపూర్వక సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని బాలికలు తన తోటి మగవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి నడవడిక ప్రవర్తనను గమనించి తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. బాలికలు అన్నింట లింగ వివక్షతకు గురవుతున్నారని నేటి సమాజంలో పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని బాలికలు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థితికి చేరుకోవడానికి నిర్విరామంగా కృషి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ తారాబి, కరీమా,అంగన్వాడీ కార్యకర్తలు వాణి,మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు ఏపీఎం పాల్గొన్నారు .

ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-కంచికచర్ల : ఈ నెల 13 నుండి 16 వరకు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లో నాని ఉస్మానియా విశ్వవిద్యాలయం లో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహాసభలు జయప్రదం చేయలని యస్ యఫ్ ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం సోమేశ్వర రావు పిలుపునిచ్చారు. మహాసభలు విజయం కోరుతూ స్థానిక శ్రీ అక్షర జూనియర్ కాలేజీ, కరస్పాండెంట్ కాసరగడ్డ రామారావు తో కలిసి బుధవారం వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో విద్యారంగ ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళపై అనేక తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటాలు రూపకల్పన చస్తారన్నారు.. నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక జాతీయ విద్యా విధానం పేరుతో మొత్తం విద్య వ్యవస్థను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేస్తుందన్నారు.. రాష్ట్రంలో సీఎం జగన్ ప్రతిఏటా జాబ్ క్యాలండర్ విడుదల చేశాను అని చెప్పి ఇంతవరకు విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3,4,5 తరగతుల విలీనం పేరుతో అదే పాఠశాలలను మూత వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ స్థానంలో విద్యా దీవెన, వసతి దీవెన అని పేర్లు మార్చరే తప్ప కొత్తగా చేసింది లేదుని. వసతి దీవెన పేరుతో హాస్టల్స్ ఊసే ఎత్తటం లేదుని దీనితో రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ మూసివేత పెరిగిందిని. గత మూడు సంవత్సరాలుగా వసతి దీవెన, విద్య దీవెన నగదు పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడం వలన కాలేజీలకు ఫీజులు విద్యార్థులు సొంతగా కట్టవలసి వస్తుందిన్నారు. చాలామంది విద్యార్థులకు విద్య పథకాలు వర్తించడం లేదుని దీనితో ఆ విద్యార్థులు పూర్తి ఫీజును కాలేజీలకు కట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి జి.గోపినాయక్, ఎస్ఎఫ్ఐ కంచికచర్ల మండల కార్యదర్శి ఎస్.కె బాషా, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె.జాహిదా తదితరులు పాల్గొన్నారు.